


ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం । 25 । అక్టోబరు । 2025 పేజీలు 4


# పంట కన్నీటి పాలు



## వానకు తడిసిన ధాన్యం ఆందోళనలో అన్నదాతలు

నాగిరెడ్డిపేట్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు ఆరబెట్టుకోగా శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం అన్నదాతను నిలువునా ముంచింది. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం నీటి పాలుకావడంతో నాగిరెడ్డిపేట్ మండల రైతులు కన్నీరుమున్నీరైనారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దవ్వడంతో పాటు కుప్పల కిందికి నీరు చేరాయని,పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో వర్షంతో ధాన్యం కొట్టుకుపోయినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలనీ అధికారులను కోరుతున్నారు.

## వెల్లుట్ల, అన్నసాగర్ గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు



ఎల్లారెడ్డి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి )

ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల, అన్నసాగర్ గ్రామాలలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ ఆరోగ్య కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధే లక్ష్యంగా దూసుకుపోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి కోట్ల రూపాయల నిధులను కేటాయించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ బలోపేతానికి ఈ ఆరోగ్య కేంద్రాలు ముఖ్య భూమిక పోషిస్తాయని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాలను సమర్థంగా వినియోగించుకోవాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. వైద్యులు గ్రామ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ ఎంహెచ్ ఓ చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్లు సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, వెల్లుట్ల గ్రామ కాంగ్రెస్, మండల సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిని టెక్నాలజీ హబ్ గా తీర్చుదిద్దుతాం 2



## దోచుకున్నది దాచుకోవడానికి.. పోచారం పార్టీ ఫిరాయింపు

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)
బాన్సువాడలో టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మార్పుపై ఘాటు విమర్శలు చేశారు. ప్రజల కోసం కాదు, స్వప్రయోజనాల కోసమే పార్టీ మార్చారని ఆరోపించారు. గోవర్ధన్ మాట్లాడుతూ, ఉప ఎన్నికలు జరిగితే పోచారం లేదా ఆయన కుమారులు పోటీ చేసినా డిపాజిట్ కూడా దక్కదని సవాలు విసిరారు. అలాగే, పోచారం నిజంగా ప్రజాదరణ ఉన్న నేత అయితే, టీఆర్ఎస్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ తరపున గెలవాలని హెచ్చరించారు. పోచారం పార్టీ మారిన తర్వాత ప్రజల్లో ఆయనపై నమ్మకం తగ్గిందని గోవర్ధన్ వ్యాఖ్యానించారు. బాన్సువాడ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నార్ల కుమార్, జుబేర్, అంజిరెడ్డి తదితర పార్టీ నేతలు పాల్గొన్నారు. బాన్సువాడ రాజకీయాల్లో మళ్లీ వేడి చెలరేగింది. పోచారం%–%గోవర్ధన్ మాటల యుద్ధం రాబోయే ఎన్నికలకు ముహూర్తం కావచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

గాంధారి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని మతు సంగెం గ్రామంలో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు సరైన చికిత్సలు అందించి, అవసరమైన మందులు కూడా పంపిణీ చేయబడ్డాయి.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పశువులు రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు రాములు, రమేష్,ప్రసాద్, హెచ్.ఏ. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యటన

గాంధారి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ నేడు పర్యటనకు రాబోతున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఆయన పర్యటనలో ఎన్నో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు మరియు గోడౌన్‌లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగనున్నాయి.ఉదయం 10:00 గంటల నుండి పేమ్ల నాయక్ తాండ గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన,సర్వాపూర్ గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం,గౌరారం %– అంగన్వాడి భవనానికి శంకుస్థాపన,పోతంగల్ కలాన్ గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం,పిస్కిల్ గుట్ట తండా గ్రామ పంచాయతీ శంకుస్థాపన,చద్మల్ గ్రామ పంచాయతీ భవన శంకుస్థాపన,పేట్ సంగేమ్ –% గోడౌన్ ప్రారంభోత్సవం,గుర్జల్ గోడౌన్ ప్రారంభోత్సవం
అలాగే, ఎమ్మెల్యే పరామర్శలు సీతాయిపల్లి, గౌరారం, ముధేలి, పేట్ సంఘమ్ గ్రామాల్లో మరియు గాంధారి టౌన్‌లో నిర్వహించనున్నారు.కాంగ్రెస్ నేతలు, ఈ పర్యటనలో గ్రామాభివృద్ధికి సంబంధించిన కొత్త పనులు ప్రారంభించబడి, స్థానిక సమస్యల పరిష్కారం గురించి చర్చలు జరగబోతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ గంగమ్మ గుడి నూతన నిర్మాణానికి భూమి పూజ

గాంధారి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో గత రెండు నెలలుగా కురిసిన అకాల వర్షాల కారణంగా శ్రీ గంగమ్మ గుడి కొట్టుకుపోయింది. శుక్రవారం నూతన నిర్మాణం ప్రారంభానికి భూమి పూజ గంగ పుత్ర సంఘము ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గంగపుత్ర సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా బి ఆర్ ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, పలువురు స్థానిక నాయకులు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు, భవిష్యత్తులో గుడి నిర్మాణానికి సంబంధించి మరిన్ని సంప్రదాయ కార్యక్రమాలను కూడా చేపడతామని తెలిపారు.

# నిందితునికి మూడు సంవత్సరాల కారాగార శిక్ష

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 24. (ప్రజాజ్యోతి)
సదాశివ నగర్ మండల్ అమర్లబండ గ్రామానికి చెందిన కొత్తూరి రాజేశ్వర్, రాత్రి 8:30 గంటలకు భోజనం చేస్తున్న సమయంలో కుంట రతన్ కుమార్ ఇతరులు న్యాలపురం సామి, న్యాలపురం మోహన్, న్యాలపురం కిరణ్, గుండల్లి చిన్న గంగయ్య, గుండెల్లి శేఖర్, గుండెల్లి లింగయ్య, చిట్యాల రజినీకాంత్ న్యాలపురం బాలమని, గుండెల్లి గంగమని, న్యాలపురం సైదావ్వా, న్యాలపురం శ్యామల, న్యాలపురం లక్ష్మి లతో కలిసి మూకుమ్మడిగా ఒకేసారి కర్రలతో, రాళ్లతో, పైపులతో దాడి చేశారు. రతన్ కులం పేరుతో దూషిస్తూ, చంపుతాను అని బెదిరించి గాయపరిచాడు. పిర్యాది భార్య (గ్రామ సర్పంచి) ఆపడానికి ప్రయత్నించినప్పటికీ ఆమెను కూడా కొట్టి వారి బైకులపై ఇటుకలతో ధ్వంసం చేసి ఆస్తికి నష్టం కలిగించారు. పై వారి వలన వారి కుటుంబానికి ప్రాణహాని కలగే పరిస్థితి ఉన్నది అని గాంధారి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా గాంధారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి విషయంలో విచారణ అధికారి ప్రత్యక్ష సాక్షులు చుట్టుపక్కల వారిని విచారించి ఎన్నికలలో ఓటమిని మనసులో పెట్టుకుని కావాలని తప్పుడు ప్రచారాలు చేసి చివరికి దాడి చేసినారని అంతేకాకుండా కులం పేరుతో దూషించడం జరిగినదని నిర్ధారణకు వచ్చి నిందితులను అరెస్టు చేసి కోర్ట్ యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ (ఎస్సీ/ఎస్టీ కోర్ట్) టీ. శ్రీనివాస్ నిందితులకు కుల పేరుతో దూషించిన నిందితుడు (1)కు మూడు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు 7,200 జరిమానా విధించగా, అదే నేరంలో పాల్గొన్న 2 నుండి 13 వరకు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 4,200 జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ దయాకర్ గౌడ్, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన ఇప్పటి యెల్లారెడ్డి డిఎస్పి శశాంక్ రెడ్డి ప్రస్తుత డిఎస్పి యస్. శ్రీనివాస్ రావు,కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ డి. రాజేశ్వర్ (ఏఎస్ఐ), కానిస్టేబుల్ శ్రీనివాస్, సి.డి.ఓ శ్రీకాంత్ కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# ఎల్లారెడ్డిని టెక్నాలజీ హబ్ గా తీర్చుదిద్దుతాం

## ఎమ్మెల్యే



ఎల్లారెడ్డి, అక్టోబర్– 24 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుసందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో, అధ్యాపకులతో మాట్లాడి అందిస్తున్న విద్యా ప్రమాణాలు శిక్షణ సదుపాయాల గురించి వివరాలు ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సెంటర్ ద్వారా గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక విద్య అందించే అవకాశం లభిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక కోర్సులు ప్రారంభించి ఎల్లారెడ్డిని టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో ఉన్న ఐటీఐ కళాశాలను ఆధునిక సాంకేతికతతో కూడిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చి, రూ.70 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు" తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డిలో ఏటీసీ స్థాపనకు సహకరించిన టాటా గ్రూప్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సెంటర్ ద్వారా గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక విద్య అందించే అవకాశం లభిస్తోంది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు సత్యనారాయణ,పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, విద్యాసాగర్, సాయిలు, శంకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుల తీవ్ర ఇబ్బందులు



గాంధారి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని చిన్న పోతంగల్ గ్రామంలో మురికి కాలువలు నిండిన దుర్గంధం కారణంగా గ్రామవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికులు మాట్లాడుతూ..గత ఆరు నెలలుగా గ్రామంలో కాలువల పరిశుభ్రతకు ఏ విధమైన చర్యలు తీసుకోబడలేదు.గ్రామ సెక్రెటరీతో సమస్యపై మాట్లాడినప్పుడు, "ట్రాక్టర్ పాడైపోయింది" అని సమాధానం ఇచ్చారు అని స్థానికులు తెలిపారు. మురికి కాలువల కారణంగా గ్రామంలోని వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తున్నారు.

## కాలభైరవ స్వామి జన్మదిన వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

రామారెడ్డి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)
ఇసన్నపల్లి –రామారెడ్డి గ్రామాలలో వెలసిన అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం
శ్రీ కాలభైరవ స్వామి వారి జన్మదిన వేడుకలు నవంబర్ 9 నుండి 13 వరకు అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి ప్రభు రాంచంద్రం తెలిపారు. ఈ యొక్క జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా, శాంతియుతంగా, స్వామి వారి వేడుకలను నిర్వహించడానికి భక్తులు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల వాల్ పోస్టర్, జన్మదిన పత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభు రామచంద్రం, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, పూజారి శ్రీనివాస్ శర్మ ,సహాయకులు నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తులు 1502



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 24. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి -15 మద్యం దుకాణాలకు 467 దరఖాస్తులు దోమకొండ ౦08 మద్యం దుకాణాలకు 317 దరఖాస్తులు ఎల్లారెడ్డి ౦07 మద్యం దుకాణాలకు 236 దరఖాస్తులు బాన్సువాడ ౦09మద్యం దుకాణాలకు 249దరఖాస్తులు బిచుకుందా ౦10మద్యం దుకాణాలకు 233దరఖాస్తులు వచ్చాయి. 27.10.2025 ఉదయం 11.00 గంటలకు రేణుకా దేవి కళ్యాణ మండపం, సిరిసిల్ల రోడ్, కామారెడ్డి. నందు జిల్లా కలెక్టర్ చే డ్రా పద్ధతిలో లైసెన్సేదారుల ఎంపిక జరుగుతుందని ఎక్సైజ్ సూపర్డెంట్ బి. హనుమంతరావు తెలిపారు.

## ఫారెస్ట్ అధికారి బాబా పై కేసు నమోదు చేయాలి



రాజంపేట అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండలం జోగ్రం గుట్ట తండాకు చెందిన గిరిజన రైతు కాట్రోత్ సుభాష్‌పై ఫారెస్ట్ అధికారి బాబా వేధింపులు భరించలేక పురుగుల మందు తాగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ప్రస్తుతం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుభాష్‌ను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు పరామర్శించి, "మీకు మేము అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ౦ ఫారెస్ట్ అధికారి బాబా గిరిజన రైతులను డబ్బులు, ట్రాక్టర్ కోసం వేధిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. "నీకు పాత కేసులు ఉన్నాయ్… ఇసుక ట్రాక్టర్ ఇస్తావా? డబ్బులు ఇస్తావా?" అంటూ దౌర్జన్యంగా ప్రవర్తించినట్లు తెలిపారు. అంతేకాదు, రాజంపేట పోలీసులతో కలసి సుభాష్‌ను అందరి ముందూ అవమానపరిచారని, చివరకు ఆ అవమానం తట్టుకోలేక పురుగుల మందు తాగాడని వివరించారు. "ప్రాణం పోయినా సరే ట్రాక్టర్ ఇవ్వాలి" అని మూర□ంగా ప్రవర్తించిన బాబా పై జిల్లా ఎస్పీ సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే బాబా దుర్వ్యవహారంపై ప్రజా సంఘాలు పలు సార్లు విన్నవించినప్పటికీ అధికారులు విస్మరించారని, ఫలితంగా ఈ విషాదం సంభవించిందని అన్నారు. ఫారెస్ట్ అధికారి బాబా అడవి సంపదను అమ్ముకుంటూ, మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడన్న ఆరోపణలు కూడా ఉన్నాయని పేర్కొంటూ ౦ "ఇలాంటి అధికారులను రక్షించే వ్యవస్థపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ప్రారంభిస్తాం" అని హెచ్చరించారు.

## జీవితం పై విరక్తి చెంది వ్యక్తి మృతి

రామారెడ్డి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)
రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో మంగలి బాలయ్య (50) మృతుడు వెల్నెస్ హాస్పిటల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తాడు, మద్యానికి బానిస అయి జీవితం పై విరక్తి చెంది ఉరి వేసుకొని చనిపోవడం జరిగిందని మృతుడి భార్య సవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై భువనేశ్వర్ తెలిపారు.

## నిందితునికి 19 నెలల జైలు శిక్ష

గాంధారి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలో జరిగిన బైక్ దొంగతనానికి సంబంధించి నిందితుడు అబ్దుల్ ఆయాజ్ ఖాన్‌కు 19 నెలల జైలు శిక్షతో పాటు రూ.3 వేల జరిమానా విధిస్తూ ఎల్లారెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యం.సుష్మ తీర్పు వెలువరించారు.వివరాల్లోకి వెళ్తే ౦ మేడిపల్లి గ్రామానికి చెందిన కల్లు రాజు తండ్రి సాయిలు తన పల్సర్ బైక్ ను మార్చి 15న రాత్రి 11 గంటలకు గ్రామంలోని బస్టాండ్ వద్ద పార్క్ చేసి గాంధారి హాస్పిటల్‌కు వెళ్లాడు. మరుసటి రోజు తిరిగి రాగానే బైక్ కనిపించకపోవడంతో, మార్చి 26న గాంధారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లను విశ్లేషించడం ద్వారా, అలాగే పాత నేరస్తుల కదలికలను పరిశీలించి అబ్దుల్ ఆయాజ్ ఖాన్, మహమ్మద్ సమీర్న్దీన్‌లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేయగా, విచారణలో సాక్ష్యాధారాలు సరిగ్గా రుజువుకావడంతో అబ్దుల్ ఆయాజ్ ఖాన్‌పై కోర్టు శిక్ష విధించింది.

## జిల్లా స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ సెలక్షన్స్

రామారెడ్డి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలో ఈనెల 26 న ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామారెడ్డి లో జిల్లా స్థాయి యు /14 (బాయ్స్, గర్ల్స్ )ఫుట్బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించబడును.క్రీడాకారులు ఒరిజినల్ బోన ఫైడ్ తీసుకొని తేదీ 26 10 25 న ఉదయము 9 గంటలకు రామారెడ్డి ఫుట్బాల్ గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలి. రాష్ట్రస్థాయి అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ ఫుట్బాల్ టోర్నమెంట్ నవంబర్ మూడు, నాలుగు, ఐదు తేదీలలో వికారాబాద్ లో జరగనున్నాయని తెలిపారు.



# పచ్చిధాన్యం అమ్మకానికే మొగ్గు

**– సొమ్ము చేసుకుంటున్న దళారులు....?**

**– తరుగు పేరుతో దండు కుంటున్నారు...!**

**– నష్టాల ఊబిలోకి ఇరుక్కుపోతున్న రైతులు**

రామారెడ్డి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)

ఈ ఖరీఫ్ సీజన్లో పుష్కలంగా వర్షాలు కురవడం, కుంటలు చెరువులు పొంగిపొర్లాయి, అదేవిధంగా జలాశయాలన్నీ నీటితో కళకళలాడటంతో అన్నదాతలు వరి సాగు పై దృష్టిని పెట్టారు. జిల్లాలో పలు మండల పరిధిలో సుమారు వేల ఎకరాలపైగా వరి సాగు చేశారు.మొట్ట మొదటగా వరినట్లు పూర్తి చేస్తారు, వరి కోతలు కూడా ముందుగానే వచ్చాయి. ప్రస్తుతం జిల్లా లో పలు మండలాలలో గత పక్షం రోజులుగా వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఒకవైపు వర్షాలు,ఈదురు గాలులు భయం, భయపెడుతున్న వాతావరణం, వెంటాడటంతో కోసిన ధాన్యాన్ని పచ్చిగా ఉండగానే దళారులకు అమ్ముకుంటున్నారు.దళారులు కూడా రైతుల అవసరాలను బట్టి ధర పెట్టడంతో అన్నదాతలు పచ్చి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. కోసి ఎండబెట్టి అమ్ముకునే లా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం లో నిర్లక్ష్యం.

**ప్రభుత్వ నిబంధనలను విస్మరిస్తున్నరు...!**

ఈ మధ్య గతంలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఏక్కడి ధాన్యాన్ని అక్కడనే ఆపివేయాలని ప్రభుత్వ నిబంధనలు అమలు చేశారు. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు ఎలాంటి ధాన్యం కూడా సరపారా చేయడానికి వీలులేదని జీవో జారీ చేసిన ప్రభుత్వం, నిబంధనలు తుంగలో తొక్కిన విధంగా దళారులు అంతర్ జిల్లాల నుండి ఎగుమతులు, దిగుమతులు, చేస్తూనే ఉన్నారు. రైతుల అవసరాలను బట్టి వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేక అన్నదాతలు పచ్చి ధన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ముందుగానే వరి కోతలు వస్తాయని తెలిసిన అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, తప్పని పరిస్థితుల్లో ధాన్యాన్ని వ్యాపారస్తులకే అమ్ముకుంటున్నారు.

**తరుగు పేరుతో దోపిడి చేస్తున్న వైనం...?**

మూడు కిలోల తరుగు తీసి 60 కిలోల సంచి భర్తీతో ధాన్యాన్ని వ్యాపారస్తులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా అదనంగా క్వింటాల్ కు రెండు కిలోల చొప్పున రైతుకు తెలవకుండానే తరుగు పేరుతో మోసం చేస్తున్న వైనం. ఇట్టి తెరవెనుక బాయిల్డ్ రైస్ మిల్ల యాజమాన్యం ఉందనే చెప్పవచ్చు..? రైస్ మిల్లర్లు ఏదేచ్ఛగా తెచ్చిన ధాన్యాన్ని కచ్చా, పచ్చిగా , పచ్చిగా ఉందని పలు కారణాలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ దళారులకు నచ్చిన ధరకు రేటుని నిర్ణయించి తదుపరి తరుగు పేరుతో సంచికి కీలో అదనంగా మరో కిలో ధర్మకంట పేరుతో తన్నుకు మరో 10 కిలోల చొప్పున యదేచ్ఛగా అధికారుల అండదండలతో వచ్చిన కాడికి అందినంత దండుకునే స్థాయిలో దిగజారుతున్న వైనం.

**గిట్టుబాటు ధర అంత అంతే...?**

ఈ విధంగా పచ్చిధాన్యాన్ని అమ్మే రైతుకు గిట్టుబాటు ధర ధాన్యానికి క్వింటాల్కు 1800 నుంచి 1850 ధర అందించడంతో రైతులు ఇందులో జరుగుతున్న మోసాన్ని గుర్తించలేక మోసపోతున్నాం అనే ఆలోచన లేక దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్ముకుంటున్న రైతులు, ఇట్టి వ్యవహారంపై ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడమే కారణం.



**ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి పెట్టాలి...!**

అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు, ప్రతిపక్ష నాయకులు అందరూ ముందస్తు ఎన్నికలపై నిమగ్నమయ్యారు. అన్నదాతల గోస చూసేవారు లేకుండా పోయారు.తప్పని పరిస్థితిలో అన్నదాతలు పచ్చి దాన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ఇదే అదునుగా దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి సందర్భాన్ని అరికట్టే విషయంపై ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు విశ్వసిస్తున్నారు.

వాస్తవానికి ప్రస్తుత పరిస్థితులలో గత కొన్ని రోజుల క్రితం కురిసిన తుఫాను ప్రభావం వలన వారిలో మెడ విరుపు, కొంకి నల్లి, ఈదురు గాలులతో, కండంతొలిచు తెగులుతో వారిలో దిగుబడిపై నష్ట ప్రభావం కొంతవరకు వాటిల్లింది.

**రైతుల నడ్డివీరుస్తున్న దళారులు...!**

సొమ్ము చేసుకుంటున్నారు అనడంలో సందేహం లేదు..? ఇలాంటి నష్టాలు ప్రభావం వలన ప్రస్తుత కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ప్రారంభం కనందున తప్పని పరిస్థితులలో ప్రస్తుతం రైతులు ఇదే సరైన గిట్టుబాటు ధర అనుకోని, అన్నదాతలు ధాన్యం కొనుగోలు కేంద్రం వైపు ఎదురు చూడకుండా కోసిన ధాన్యం కోసినట్లుగానే వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు.ఈ ఖరీఫ్ కాలం సీజన్లో పండించిన దిగుబడి రైతులకు అంతంత మాత్రమే ఎకరాకు 23 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నరు.

**ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి..!**

ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి కట్టుదిట్టమైన ఆంక్షలతో చర్యలు చేపడితే అన్నదాత ముఖంలో ఆనంద ఉత్సవాలు కనిపిస్థాయి. ఒక జిల్లా లోనే సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్లోకి రానున్నట్లు అధికారులు అంచన వేస్తున్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించడం వలన జిల్లాలో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అని సమాచారం.పక్షం రోజులపాటు ఎండలు కొట్టడం వలన 70 శాతం వరి కోతలు పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 24 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం కొండూరు గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో 50 శాతం ఐకెపి సెంటర్లకు ఇవ్వాలని ప్రభుత్వం ప్రభుత్వ నిర్ణయం. నిజామాబాద్ జిల్లాలో దాదాపు 260 సెంటర్లను ప్రారంభించామని అన్నారు. 670 అలట్ చేయడం జరిగింది. ఇంకా కావాలి 700 వరకు కానీ అంటున్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, రూరల్ యూత్ అధ్యక్షుడు తుంపల్లి మహేందర్, జిల్లా నాయకుడు ఉమాజీ నరేష్, సొసైటీ చైర్మన్ చెల్లం గంగాధర్, వైస్ చైర్మన్ సాయి రి కిసాన్ కేత్ అధ్యక్షుడు గాదరి నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గొల్ల మల్లేష్, సెక్రెటరీ బాకారం సంతోష్, మండల బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రూప్సింగ్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ వీర్, ఉపాధ్యక్షుడు మొట్టల రామ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేగం సాయన్న, నీరటి శ్రీధర్, అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నిజామాబాద్ రూరల్ అక్టోబర్, 24 (ప్రజా జ్యోతి)

రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శుక్రవారం నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. చీమనుపల్లిలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు...చీమనుపల్లి గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తాను అని అన్నారు. సిరికొండలో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్న ఆయన, చివరగా సిరికొండ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమాలలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంపల్లి మహేందర్, గొల్ల ఎర్రన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి, ఉమ్మాజీ నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ రాము, నర్సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జీల మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేగం సాయన్న, బంజర సేవా సంఘం మండల అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్, నీరటి శ్రీధర్, కార్యదర్శి బాకారం సంతోష్, అధికారులు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిజామాబాద్ రూరల్:

అక్టోబర్, 24 (ప్రజా జ్యోతి)

సిరికొండ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మల్లేష్, సొసైటీ వైస్ చైర్మన్ నరసయ్య ప్రధాన అతిథిగా పాల్గొని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ %-%"ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల నుండి వరి కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాలు ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వరి తేమ శాతం పట్ల అధికారులు, సిబ్బంది సడలింపు విధానాన్ని అనుసరించాలని" అన్నారు.రైతులు సమయానికి పంటను తరలించి, ధాన్యం నిల్వ చేసే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కేంద్రంలో బరువులు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, త్రాగునీటి సదుపాయాలు, కూర్చునే సౌకర్యాలు అందుబాటులో ఉంచినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సిరికొండ-వేములవాడ రోడ్డుకు శంకుస్థాపన

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 24 (ప్రజా జ్యోతి)

సిరికొండ మండలంలోని చీమను పల్లి గ్రామంలో సిరికొండ వేములవాడ ఆర్ అండ్ బి రోడ్డుకు రెండు కోట్ల నిధులతో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చీమలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ,చీమన్ పల్లి గ్రామానికి ఇప్పటి వరకు ఐదు కోట్ల నిధులు కేటాయించి పనులు నడుస్తున్నాయని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. చీమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, పేదవారి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. గ్రామంలో ఉన్న శివాలయం కబ్జాకు గురి అయిందని వచ్చిందని, తమకు ఫిర్యాదు వచ్చిందని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సర్వే చేయిస్తానని అన్నారు. దేవుడు భూమిని ఎవరు కబ్జా చేసిన చట్టా పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. చీమనపల్లి గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన స్థలాన్ని, ఆరోగ్య కేంద్రానికి కేటాయించడం జరిగిందని, ఇక్కడి ప్రజలకు దగ్గరలో ఉండాలని సీఎంతో మాట్లాడి ఆ స్థలానికి కేటాయించమని అన్నారు. చీమలపల్లి గ్రామానికి త్వరలో బ్యాంకు కేటాయించి ప్రారంభిస్తామని అందరికీ అందుబాటులో ఉండేటట్లు చూస్తామని అన్నారు. అలాగే ఇక్కడ ఉన్న బీసీ రెసిడెన్షియల్ స్కూల్ కొన్ని కారణాల చేత ధర్పల్లికి మార్చడం జరిగిందని, అది అక్కడనే ఉంటదని అనుకోవద్దని, చీమనుపల్లి గ్రామంలో గవర్నమెంట్ భూమి ఉంటే మంచి భవనాన్ని నిర్మించి మళ్లీ ఇక్కడికి తెప్పిస్తామని అన్నారు. అలాగే ఎస్టీ రెసిడెన్షియల్ స్కూలు జరిగిందని, ప్రస్తుతం 250 మందికి సరిపడే విధంగా ఉందని, విద్యార్థులు 450 ఉన్నారని, ఎస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో మాట్లాడి అదనంగా గదులు ఏర్పాటు చేయాలని మాట్లాడడం జరిగిందని అన్నారు. అనంతరం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొండూరు,చీమన్ పల్లి,సిరికొండ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ప్రారంభించారు. సిరికొండ మండల కేంద్రంలో పలు వివాహ కార్యక్రమాలకు రూరల్ ఎమ్మెల్యే హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, సుఖ సంతోషాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, డిసిసి కార్యదర్శి, యూత్ నాయకులు, సొసైటీ చైర్మన్లు,సొసైటీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు,

## పనికిరాని వస్తువుల వేలం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 24 (ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్, డిచ్పల్లి పరిధిలో దీర్ఘకాలంగా వినియోగంలో లేని, పనికిరాని వస్తువుల వేలం నిర్వహించబడనుంది.బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌లోని పాత టెంట్లు, వాటి విడిభాగాలు, ఇత్తడి వస్తువులు, ఇనుము సామగ్రి, ఇతర వాడుకలో లేని వస్తువులను వేలం వేయాలని నిర్ణయించారు.ఈ వేలం 27-10-2025 (సోమవారం) ఉదయం 11:00 గంటలకు బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడుతుంది.ఆసక్తి కలిగిన వ్యక్తులు ఈ వేలంలో పాల్గొనవచ్చని బెటాలియన్ అధికారులు తెలిపారు.వివరాల కోసం నవనీత్, ఆర్ఐ (%=×%) ను ఫోన్ నంబర్: 87125 96487 లో సంప్రదించవచ్చని తెలిపారు.

## రియాజ్ చేతిలో గాయపడిన ఆసిఫ్ కు పరామర్శ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 24( ప్రజా జ్యోతి)

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్. గత వారం క్రితం రియాజ్ చేతిలో గాయ పడ్డ సయ్యద్ ఆసిఫ్ ను శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని రామ్ నగర్ లో గల ఇంటికి వెళ్ళి ఆసిఫ్ ను పరామర్శించి , అతని భవిష్యత్తు గురించి భరోసా కల్పించారు. ఆసిఫ్ కొడుకు అయాన్ ను ఎత్తుకుని తుంహార పాప బహదూర్ హై అని కొనియాడారు.ఆసిఫ్ అతని కుటుంబ సభ్యులు అందరూ చాలా సంతోషించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి , నిజామాబాదు సౌత్ రూరల్ సి. ఐ సురేష్ కుమార్, రూరల్ ఎస్. ఐ ఎమ్. డి. ఆరిఫ్,6 టౌన్ ఎస్. ఐ వెంకట్ రావ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 24 (ప్రజా జ్యోతి)

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని కేజీ దాస్ ఫంక్షన్ హాల్ లో సిరికొండ సొసైటీ డైరెక్టర్ అల్లిపురం లింగం కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు. పిల్లాపాపలతో నిండు నూరేళ్లు జీవించాలని పెద్ద మనసుతో దీవించారు. ఈ కార్యక్రమంలో నూతన వధూవరుల తల్లిదండ్రులు, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, రూరల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తుంపల్లి మహేందర్, జిల్లా యువ నాయకుడు ఉమ్మాజీ నరేష్, చిన్న వాల్గోట్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేగం సాయన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీ

### యువకులకు గాయాలు.

ఎడపల్లి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)




అతివేగంతో వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం సాటాపూర్ గేటు వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎడపల్లి గ్రామానికి చెందిన సాకేత్, ఆసిఫ్ అనే యువకులు టి ఎస్ 16 బి 0900 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై జానకంపేట నుండి ఎడపల్లి గ్రామానికి వెళ్లే మార్గ మధ్యలో ఉన్న సాటాపూర్ గేటు వద్ద వెనుక నుండి వస్తున్న టి ఎస్ 16 ఎఫ్ హెచ్ 5769 నెంబర్ గల కారు అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. విషయం తెలుసుకున్న యువకుల తల్లిదండ్రులు ఎడపల్లి పోలీస్ స్టేషన్లో టి ఎస్ 16 ఎఫ్ హెచ్ 5769 నెంబర్ గల కారు యజమాని పై ఫిర్యాదు చేశారు. అతివేగంతో కారు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్న కారు యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని యువకుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఆకాశ దీపం ఏర్పాటు

ఎడపల్లి అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)



ఎడపల్లి మండలం జానకంపేట గ్రామ శివారు ప్రాంతంలోని అశోక్ సాగర్ చెరువు కట్ట సమీపంలో గల స్వయంభు శివాలయం వద్ద భక్తులు ఆకాశదీపాన్ని ఏర్పాటు చేశారు. కార్తీక మాసం లో ఏర్పాటు చేసే ఆకాశ దీపం తో శివకేశవుల శక్తితో ఈ ఆకాశ దీపం ధ్వజస్తంభంపై నుంచి జగత్తుకు అంతా వెలుతురు ఇస్తుందని, సమాజంలో అజ్ఞానపు చీకట్లు తొలగిస్తుందని నమ్ముతూ ఈ దీపం వెలిగిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.ఆలయం వద్ద కార్తీక మాసం ప్రత్యేక పూజలు సైతం కొనసాగుతున్నట్లు తెలిపారు.

## ఆలయంలో చోరీ

మాక్లూర్ అక్టోబర్ 24( ప్రజా జ్యోతి )

ఆలయంలో గుర్తుతెలియని దుండగుడు చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగరమంద గ్రామంలోని శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి ఆలయంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఆలయ ఇంచార్జ్ అశోక్ వివరాల ప్రకారం... గ్రామ పరిధిలో ఉన్న శ్రీ లలిత త్రిపుర సుందరి ఆలయంలో అర్చకుడు రోజువారి లాగే పూజలు నిర్వహించి అనంతరం ఆలయానికి తాళం వేసి వెళ్లారు. కాగా అర్ధరాత్రి సుమారు 12.50 ని"లకు గుర్తుతెలియని దుండగులు ఆలయ ప్రధాన ద్వారానికి వేసిన తాళాన్ని విరగొట్టి ఆలయంలోకి చొరబడి సుమారు రూ. 3 లక్షల విలువ చేసే 29 గ్రాముల బంగారు ఆభరణాలను (అమ్మవారి రెండు చైన్లు, 4 పుస్తెలు,4 గుండ్లు) అపహరించారు. శుక్రవారం ఉదయం ఆలయ అర్చకుడు వచ్చి చూడగా ఆలయానికి ఉన్న ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లిచూడగా అమ్మవారి ఆభరణాలు కనిపించలేదు. దీంతో ఆలయంలో చోరీ జరిగిందని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై- 2 మొగులయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆలయ ఇంచార్జ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

